నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 18, మార్చి 2024 పేజీలు - 8

# తిరుమల తిరుపతి దేవస్థానం తరపున పట్టువస్త్రాలు సమర్పణ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి తిరు కల్యాణోత్సవానికి తిరుమల తిరుపతి దేవస్థానం వారుపట్టు వస్త్రాలు ఆదివారం ఆలయ ఈఓ భాస్కర్ రావుకి అంద చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరపున పట్టువస్త్రాలు సమర్పించిన డిప్యూ టీ ఈవో లోకనాథం, సూపరింటెండెంట్, సురేష్, మురళి, తిరుమల తిరుపతి, ఆలయ అర్చకులు ఉన్నారు.అంతకు ముందు ప్రధానఆలయంలో స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.

# ఎన్నికలో కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**నల్గొండ జిల్లా బ్యూరో**

పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున అన్ని టెలివిజన్ ఛానళ్లు, వార్త పత్రికలలో ప్రభుత్వ పథకాలపై ప్రకటనలు ప్రసారం చేయడం, ప్రచురించడం వ ంటివి నిలిపివేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన 72 గంటల లోపు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అన్ని రకాల ప్రకటనలను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో మీడియాలో ప్రచురించవద్దని, అలా కాదని ఎన్నికల సంఘం నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# మేళ్లచెరువు మండల ప్రజానికానికి, తల్లిదండ్రులకు మెళ్లచెరువు ఎస్సై విజ్ఞప్తి

మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు నేటి నుండి ఒంటిపూట తరగతుల నేపథ్యంలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం అనంతరం మండుటెండల్లో చెరువులు, కాల్వలు, వాగుల్లో ఈత కోసం వెళ్తుంటారు. ఈత సరదా ప్రాణాలను సైతం బలితీసుకుంటున్నా సందర్భాలు చాలా చూస్తున్నాం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు వర్తిస్తుంది. అబం శుభం తెలియిని పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని పార్టీలు సహకరించాలి






**నల్గొండ జిల్లా బ్యూరో**

పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిలా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు. శనివారం కేంద్ర ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసిన నేపథ్యంలో ఆదివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌ను ఆమె తెలియజేస్తూ ఏప్రిల్18న పార్లమెంట్ ఎన్నికల గెజిట్ నోటీఫికేషన్ విడుదలవుతుందని, ఏప్రిల్ 25న నామినేషన్ దాఖలు చేసేందుకు చివరితేదిగా నిర్ణయించడం జరిగిందని, 26న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మే 13న జరుగుతుందని, జూన్ 4న దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉంటుందని ఆమె వెల్లడించారు. నల్గొండ జిల్లాలో మొత్తం 1766 పోలింగ్ కేంద్రాలున్నాయని, 46 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదించామని, 30 ప్రతేక పోలింగ్ కేంద్రాలు, 30 మహిళా నిర్వహణ పోలింగ్ కేంద్రాలు, 6 యూత్ పోలింగ్ కేంద్రాలు, మరో 6 పిడబ్లుడి పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. 14.9 లక్షల ఓటర్లు ఉండగా 7.35 లక్షల పురుష ఓటర్లు, 7.54 లక్షల మహిళా ఓటర్లు ఉన్నారని, కొత్తగా 52,000 ఓటర్లు నమోదయ్యారని తెలిపారు. జిల్లా ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ యంత్రాగాన్ని వినియోగించుకుని ఎన్నికల ప్రచారం చేయకూడదని, అదేవిధంగా ఏవైనా వేడుకలను ఎన్నికలకు అనుకూలంగా మార్చుకోకూడదని, నామినేషన్ల సందర్భంగా 3 వాహనాలకు మించి ఉపయోగించుకోకూడదని తెలిపారు. హోర్డింగులు, బ్యానర్లు వంటివి తొలగించడం జరుగుతున్నారు. 50 వేల రూపాయలకు మించి నగదు తీసుకెళ్లవద్దని ఒకవేళ తీసుకువెళితే సరైన ఆధారాలు తీసుకొని వెళ్లవలసి ఉంటుదన్నారు. స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, బీఎస్పీ నుండి ప్రధాన కార్యదర్శి షేక్ చాంద్ పాషా, బిజెపి ప్రధాన కార్యదర్శి లింగస్వామి, ఎంఐఎం కోశాధికారిఆ గౌస్ మహమ్మద్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నల్గొండ అశోక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నర్సిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నుండి పిచ్చయ్య ఈ సమావేశానికి హాజరయ్యారు.

# జగన్మోహిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన యాదాద్రీశుడు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కనులవిందుగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ఉదయం రాత్రి స్వామి అమ్మ వార్లను వివిధ రకాల పుష్పలతో అలంకరించి వాహన సేవలపై ఊరేగిస్తున్నారు. ఏడవరోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు జగన్మోహిని అవతారంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు, లోక కళ్యాణంకోసం ఈ జగత్ ను కాపాడడానికి స్వామివారు జగన్మోహినిగా అవతరించి సమస్త ప్రజానీకానికి కీడు తల పెట్టే వారిని అంతమొందించేందుకు ఈ భువిపై జగన్మోహిని అవతారం దాల్చాడని ప్రధాన అర్చకుడు సెలవిచ్చాడు. జగన్మోహిని అవతారంలో స్వామివారిని వజ్రవైడూర్యాలు, వివిధ రకాల పుష్పాలతో నయనమనోహరంగా అలంకరించారు అర్చకులు, వేద పండితులు వేదమంత్రాలు, వేదపారాయణలు మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి సేవ వద్ద అర్చకులు జగన్మోహిని అవతార విశిష్టతను తెలియజేశారు. సాయంకాలము అశ్వవాహన సేవలో అలంకరించి ఎదుర్కోలు మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి ఆలయ ఈవో ఏ. భాస్కర రావు, ప్రధానార్చకులు, ఉప కార్యనిర్వాహణాధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 42,59,584.

# పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు జిల్లా ప్రజలు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన



**నల్గొండ జిల్లా బ్యూరో**

కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని శనివారం నుండి అమలులోకి వచ్చినట్లు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. ఆదివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలపై మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌ను ఆమె తెలియజేస్తూ ఏప్రిల్18న పార్లమెంట్ ఎన్నికల గెజిట్ నోటీఫికేషన్ విడుదలవుతుందని, ఏప్రిల్ 25న నామినేషన్ దాఖలు చేసేందుకు చివరితేదిగా నిర్ణయించడం జరిగిందని, 26న నామినేషన్లు పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మే 13న జరుగుతుందని, జూన్ 4న దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉంటుందని ఆమె వెల్లడించారు. నల్గొండ జిల్లాలో మొత్తం 1766 పోలింగ్ కేంద్రాలున్నాయని, 46 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదించామని, 30 ప్రతేక పోలింగ్ కేంద్రాలు, 30 మహిళా నిర్వహణ పోలింగ్ కేంద్రాలు, 6 యూత్ పోలింగ్ కేంద్రాలు, మరో 6 పిడబ్లుడి పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. మిగతా 2లో

# గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌ను కలిసిన నాయకులు



బీబీనగర్,మేజర్,న్యూస్‌: తెలంగాణ గిరిజన కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ బెల్లయ్య నాయక్‌ను ఆదివారం ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు మూడవత్ రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో రాములు నాయక్,గణేష్ నాయక్,రమేష్ నాయక్,సుమన్ నాయక్,రాంజీ నాయక్,మధు,వీరమల్లు,తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రార్థనలు

### పాస్టర్ వి.ఏసయ్య





కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : నయానగర్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వి ఏసయ్య ఆధ్వర్యంలో ఆదివారం పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. విద్యార్థులు భాయందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వంటెపాక జానకి ఏసయ్య, కోటయ్య, జగ్గు నాయక్, జాన్ విజయ్, నందు, హరిబాబు, రాంబాబు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : గుండ్లపల్లి గ్రామ ఆడపడుచు పెరబోయిన కిష్టయ్య కూతురు మంగ (గొల్లగుడిసెల) అకాల మరణం చెందడంతో ఆడపడుచు అంత్య క్రియల నిమిత్తం గుండ్లపల్లి గ్రామ 8వ వార్డు కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్టార్ ఇందిరాయూత్ సభ్యులు గుండ్లపల్లి గ్రామ యువకులు పాల్గొన్నారు.

# 16 కార్పోరేషన్ల ఏర్పాటు పట్ల హర్షం

### నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెడ సైదులు



దేవరకొండ మేజర్ న్యూస్‌: తెలంగాణ రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలు ఏళ్ల తరబడి చేసిన పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది అన్నారు. గత పాలనలో అస్తవ్యస్తంగా ఉన్న నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాపాలన ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. అదేవిధంగా నిరుద్యోగులకు నోటిఫికేషన్లు ద్వారా ఉద్యోగాలను కల్పింస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సాహసోపేతమైన 16 కార్పోరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయటం పట్ల దేవరకొండ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెడ సైదులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం తీసుకున్న చొరవతో కార్పోరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్గ నాయకులందరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్పోరేషన్ ఏర్పాటును స్వాగతిస్తూ దేవరకొండ నియోజకవర్గం తరుపున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సంతను సద్వినియోగం చేసుకోవాలి





మోత్కూర్, మేజర్ న్యూస్‌: మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సంత(అంగడి)ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలలని మున్సిపల్ కమీషనర్ సి శ్రీకాంత్ కోరారు. మోత్కూరు మున్సిపల్ పరిధిలో ఆదివారం ఏర్పాటు చేసిన అంగడిని కమీషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంతకు వచ్చే పశువులకు నీటి కోసం నీటి తొట్టిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అంగడికి వచ్చే ప్రజలకోసం మంచినీటి సరఫరా కల్పించినట్లు చెప్పారు. అనంతరం ఎన్నికలో కోడ్ దృష్ట్యా పట్టణంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను తొలగింపచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు జిల్లా ప్రజలు సహకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

14.9 లక్షల ఓటర్లు ఉండగా 7.35 లక్షల పురుష ఓటర్లు, 7.54 లక్షల మహిళా ఓటర్లు ఉన్నారని, కొత్తగా 52,000 ఓటర్లు నమోదయ్యారని తెలిపారు. డిఆర్ఓ డి రాజ్యలక్ష్మీ, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, మీడియా రిలేషన్స్ నోడల్ అధికారి, ఇండస్ట్రీస్ జిఎం. కోటేశ్వరరావు తదితరులు ఈ మీడియా ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

# రైస్ మిల్లర్ల దోపిడిని అరికట్టాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు



నేరేడుచర్ల మేజర్ న్యూస్‌: ఆరుకాలం పండించిన పంటకు సరైన గిట్టుబాలు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రశ్నించారు. ఆదివారం నాడు సిపిఐ అనుబంధ సంఘాలైన మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మీ, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమ్మరాజు వెంకట్‌లు కలిసి పాత్రికేయ సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు సరైన గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్నారని, నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల పట్ల వివక్షత చూపుతూ భూగర్భ జలాలు ఎండిపోయిన రైతులు మాత్రం తమ పంట కాపాడుకోవటం కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని, తీరా పంట చేతికి వచ్చేసరికి మిల్లర్లు సరైన గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమయ్యారని, రోజు రోజుకి గిట్టుబాటు కల్పించడంలో నెలలు సిండికేట్ వ్యాపారం చేస్తూ రైతులకు ధర కల్పిచండంలో సిండికేట్ వ్యాపారం చేస్తూ రైతుల పొట్టగొడుతున్నారన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో సుమారు 100 రైస్ మిల్ అసోసియేషన్స్ ఉండగా సగానికి పైగా మిల్లులో ధాన్యం కొనుగోలు చెయ్యడం లేదని ఇదే అదునుగా భావించిన మిగతా మిల్లర్లు వారికి నచ్చిన ధరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. గతంలో ఉమ్మడి జిల్లా ఉన్నతాధికారులు గిట్టుబాటు ధర కల్పించడంలో మిల్లర్లతో మాట్లాడి న్యాయం చేశారని అదే న్యాయం ఈ రోజు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.

# 29వ బూత్ అధ్యక్షునిగా మట్టపల్లి యాదగిరి



చౌటుప్పల్ మేజర్ న్యూస్‌: తాళ్లసింగారం గ్రామంలో బిజేపీ పార్టీ బూతుస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజేపీ పార్టీ ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ పాల్గొని కార్యకర్తలతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజేపీ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అనంతరం తాళ్ల సింగారం 29వ బూతు అధ్యక్షునిగా మట్టపల్లి యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చినుకుని మల్లేష్ యాదవ్, గుజ్జల సురేందర్ రెడ్డి, ఉడుగు వెంకటేష్ గౌడ్, దాసోజు భిక్షమయ్య చారి, కాసుల వెంకటేష్ గౌడ్, ఎల్లంకి పాండుగౌడ్, నల్ల అంజయ్య యాదవ్, అచ్చుయ్య, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# మద్యం మత్తులో యువకుడు విద్యార్థుల పై బ్లేడుతో దాడి





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మద్యం మత్తులో భువనగిరి పట్టణానికి చెందిన ముస్లిం యువకుడు ఇద్దరు మైనర్ విద్యార్థులపై ఆకస్మికంగా బ్లేడుతో గొంతులపై కోసి గాయపరిచి హల్చల్ సృష్టించాడు. వెంటనే స్థానికులు యువకున్ని పట్టుకొని భువనగిరి పట్టణ పోలీసులకు అప్పగించారు. గాయపడిన విద్యార్థులను ఏరియా ఆసుపత్రికి వెంటనే తరలించి ప్రథమ చికిత్స అందించి పోలీస్ స్టేషన్‌లో విద్యార్థుల బంధువులు ఫిర్యాదు చేశారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం వలిగొండ గ్రామానికి చెందిన 8వ తరగతి చదువుతున్న జస్విన్, ఏడవ తరగతి చదువుతున్న రెబ్బిన్ మేనమామ భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెంలో ఉంటున్నాడు. విద్యార్థుల మేనమామ ఇంటికి సెలవు దినములో వచ్చినట్లు తెలిపారు. భువనగిరి మున్సిపాలిటీలోని హైదరాబాద్ చౌరస్తాలోని కిరాణం షాప్‌లో కూల్ డ్రింక్స్ కొనడానికి వెళ్లిన సమయంలో ముస్లిం యువకుడు ఆకస్మికంగా పిల్లలపై బ్లేడుతో గొంతుపై కోయడంతో ఒకేసారి దిగ్భ్రాంతి గురయ్యామని తెలిపారు. స్థానికులు యువకులు పట్టుకొని పోలీసులకు అప్పగించడంతో ప్రాణాలతో బయటపడినట్లు వారు తెలిపారు. సైకో యువకుని పోలీసులు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు టౌన్ సిఐ సురేష్ కుమార్ తెలిపారు. ఇటీవల వైద్య వ్యాపారి నరేష్ పై వేటకొడవలతో హత్యాయత్నం మరువకముందే మరొకసారి హత్యాయత్నం కేసు వెలుగులోకి రావడం భువనగిరి పట్టణంలో ఆశ్చర్యానికి గురయ్యారు. పట్టణంలో మద్యం, గంజాయి మత్తు, పదార్థాలకు కల్తీ కల్లుకు యువత బానిసలుగా మారుతున్నారని ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదం

## విరిగిన రెండు కాళ్ళు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదం జరిగి వ్యక్తి రెండు కాళ్ళు విరిగిన సంఘటన మండల పరిధిలోని దుపహడ్ గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దుపహడ్ గ్రామానికి చెందిన కొప్పోజు గోపయ్యచారి శనివారం రాత్రి సుమారు 7 గం.ల సమయంలో గ్రామంలోని ప్రధాన రహదారిపై రోడ్డు దాటుతుండగా గరిడేపల్లి నుండి సూర్యాపేట వెళ్తున్న లారీ తగిలి కిందపడగా తన రెండు కాళ్ళమీద నుండి లారీ ముందు కుడివైపు చక్రాలు దాటడంతో రెండు కాళ్ళు విరిగిపోయాయి. వెంటనే బాధితున్ని అంబులెన్సులో చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుని భారు శ్రీహర్షిత కంప్లైంట్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన చెరుపల్లి గిరీష్ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.50,500/- ఆర్థిక సహాయంను అందజేశారు. తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అకాల మృతి చెందాడని బాధాతప్త హృదయంతో చల్లించి పోయారు. గిరీష్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆర్థిక సహాయం చేసిన వారిలో మిత్రులు శ్రీనివాస్ రెడ్డి, పెరుమండ్ల ప్రణయ్ కుమార్, ప్రవీణ్, మహేష్, స్వామినాథ్, రాంబాబు, శరత్ కుమార్ శివశంకర్ నారగోని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడి మృతి



తిరుమలగిరి రూరల్ మేజర్ న్యూస్: ఆదివారం ఉదయం 08.30 గంటలకు గుండెపూరి గ్రామ శివారు యందు తాటిచెట్టు ఎక్కి కల్లుగీస్తున్న గీత కార్మికుడు పాలకుర్తి వెంకన్న తండ్రి వీరయ్య, వయస్సు (40), ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి జారీ క్రిందపడినాడు. చికిత్స నిమిత్తం తోటి గీత కార్మికులు తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడని మృతిని భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభమైందని తిరుమలగిరి ఎస్సై తెలిపారు.

# బిక్కేరు వాగులో పట్టుబడిన ఇసుక ట్రాక్టర్



తిరుమలగిరి మున్సిపాలిటీ మేజర్ న్యూస్: ఆదివారం నాడు ఉదయం 07:00 గంటలకు అనంతారం గ్రామ శివారు నందు గల బిక్కెరు వాగు నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న బెల్లి సాయి అనే వ్యక్తి నడుపుతున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుబడి చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.

# ఒకే రోజు అత్తా.. కోడలు మృతి

## గొల్లగుడిసెలు గ్రామంలో విషాదం





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఒకే రోజు.. గంటల వ్యవధిలో అత్తా, కోడలు మృతి చెందిన విషాదకర సంఘటన ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం దాతారుపల్లి మధిర గొల్లగుడిసెలు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన చుక్కల భారతమ్మ (65) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. తన తల్లిని చూడడానికి భువనగిరి మండలం రాయగిరి గ్రామానికి వెళ్లింది. ఆదివారం ఉదయం అకస్మాత్తుగా ఆమె గుండెపోటుతో మరణించింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు భారతమ్మ మృతదేహాన్ని స్వగ్రామమైన గొల్లగుడిసెలుకు తీసుకువచ్చారు. ఈ సమయంలో తన చిన్న కోడలు అయిన చుక్కల మంగమ్మ (26) అత్త మృతదేహాన్ని చూసి గుండెలు అవిసేలా రోదించింది. ఏడుస్తూ..ఏడుస్తూ మంగమ్మ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను భువనగిరి ఆసుపత్రికి తీసుకెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందింది. దీంతో కోడలు మంగమ్మ మృతదేహాన్ని కూడా బంధువులు ఇంటికి తీసుకువచ్చారు. మంగమ్మకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త మేస్త్రీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అత్తా కోడలు ఇద్దరూ ఒకే రోజు మృతి చెందడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

# ఐదు మండలాలు... ఒక్కటే వాహనం

## పూర్తిస్థాయిలో అగ్ని ప్రమాదాలను నివారించలేని పరిస్థితి

## వేధిస్తున్న సిబ్బంది కొరత

## కోట్లలో ఆస్తి నష్టం పట్టించుకోని అధికారులు







శాలిగౌరారం మేజర్ న్యూస్: క్రమంగా ఎండల తీవ్రత పెరుగుతుండటంతో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎంతో త్వరగా స్పందిస్తే ప్రమాద తీవ్రత అంత ఎక్కువగా తగ్గించొచ్చు, కానీ నకిరేకల్ అగ్నిమాపక కేంద్ర పరిధిలోని అగ్నిమాపక శకటం సకాలంలో ఘనటా స్థలానికి చేరుకోలేకపోతుంది. కారణం 5 మండలాల పరిధిలో ఒక్కటే వాహనం ఉండటం, నకిరేకల్ అగ్నిమాపక కేంద్రం పరిధిలో శాలిగౌరారం, నకిరేకల్, కట్టంగూర్, కేతేపల్లి, తిప్పర్తి మండలాలున్నాయి. 5 మండలాలు, పట్టణానికి కలిపి ఒక్కటే ఫైర్ ఇంజన్, ఎక్కడ ప్రమాదం సంబంవించినా నకిరేకల్ నుంచే వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలి. దూరభారం కావడంతో చాలాసార్లు శకటం వెళ్లే సరికి నష్టం జరిగిపోతుంది. మరోపక్క రెండు ఘనటలు ఒకేసారి సంభవించిన సమయంలో రెండో చోటుకు వాహనం చేరుకోవటం సాధ్యం కావటం లేదు. అధికారుల లెక్కల ప్రకారం 2023లో 90 ప్రమాదాల్లో రూ. 49.50 కోట్ల విలువైన ఆస్తి నష్టం కాగా, రూ. 21.34 కోట్ల ఆస్తిని అగ్ని ప్రమాదాల నుండి కాపాడగలిగారు. 2022లో 64 ప్రమాదాలు జరుగగా రూ. 25.30 లక్షల ఆస్తి నష్టం జరుగగా రూ. 2.93 కోట్ల విలువైన ఆస్తిని మాత్రమే కాపాడగలిగారు. ఈ కేంద్రంలో ఫైర్ మెన్లు, డ్రైవర్ ఆపరేషర్లు కలిపి మొత్తం 16 మంది పనిచేయాల్సి ఉంది 6 ఫైర్‌మెన్లు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సిబ్బంది కొరత వేధిస్తుంది. సరిపడా సిబ్బంది లేక కొంతమందిపైనే తీవ్ర ఒత్తిడి పడుతుంది.

***సమస్యలు ఉన్నతాధికారులు దృష్టికి..... ఆర్.భీముడు, ఫైర్ ఆఫీసర్, నకిరేకల్***

సకాలంలో ప్రమాద స్థలాలకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నాము. మేము వెళ్లే లోపే నష్టం జరిగిపోతుంది. స్టేషన్ నిర్మాణానికి స్థలం కొరతే సమస్యగా ఉంది.

# జీఎస్‌టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ : జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్‌టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్‌లు అందజేత



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండల పరిధి పడమటిసోమారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తంతరపల్లి ప్రదీప్ గౌడ్ తన తండ్రి జ్ఞాపకార్థం తంతరపల్లి రాందాస్ గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సందర్భంగా పరీక్ష ప్యాడ్, పెన్సిల్, పెన్స్‌లను చిన్నరావులపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్వ భాస్కర్ రెడ్డి చేతుల మీతగా అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు తమ వంతు చేయూత నందించాలనే ఉద్దేశంతో పరీక్ష కిట్లను అందజేయడం జరిగిందని తెలిపారు.అంతే కాకుండా గ్రామంలో 10వ తరగతి పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు 2500 వేల నగదు బహుమతి,గ్రామంలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థులకు 5000 వేల రూపాయల నగదు బహుమతి తన సొంత నిధుల ద్వారా అందజేస్తానని తెలిపారు.పేద విద్యార్థులకు సహాయ సహకారాలు ఎల్లవేళ్లలా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ సందిగారి బస్వయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాంకొండల్,గ్రామశాఖ అధ్యక్షుడు అల్వ రామకృష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

***నల్గొండ టౌన్ :*** నల్గొండ జిల్లా నందు ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో



జేబీఎస్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ చైతన్య జూనియర్ కళాశాల అన్సారి కాలనీ నల్గొండ వారి సౌజన్యంతో విద్యార్థులందరికీ పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థానానికి చేకూరాలని అందరూ 10/10 జిపిఎ సాధించాలని పేదరికం పోవాలంటే ప్రతి ఒక్కరూ మంచి చదువుతోనే జీవితాలు మారుతాయి అని తెలియజేశారు. జెబిఎస్ స్కూల్ హెడ్మాస్టర్ నిర్మల్ రెడ్డి, లెక్చరర్ ఫోరం అధ్యక్షులు డాక్టర్ బొజ్జ కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప లక్ష్యాలు పెట్టుకొని లక్ష్య సాధనతో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగిరెడ్డి శ్రీనివాస్, నరసింహారెడ్డి, సంపత్ కుమార్, కర్ణాకర్ రెడ్డి, అధ్యాపకురాళ్లు రూప, రేణుక, ప్రతిమ, రత్నమాల, విద్యార్థి సంఘ నాయకులు జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగూరి సునీల్ కుమార్, కిన్నెర సిద్దు, చందు తదితరులు పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రధాన వార్షికోత్సవం



మోత్కూర్, మేజర్ న్యూస్ఃమోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండాపురంలో భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు పారునంది లక్షణ మూర్తి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం స్థానిక విశ్రాంత ఎంఈవో మన్నె అంజయ్య, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి. లక్ష్మీ నర్సింహారెడ్డి, స్థానిక కౌన్సిలర్ దబ్బెటి విజయ్ రమేష్, కమిటీ ప్రతినిధులు మీలా వెంకటేశం, బాలగాని శ్రీను, బీసు రవి, మన్నె వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ప్రీమియర్‌లీగ్-2 విజేతలకు బహుమతుల ప్రధానం



చౌటుప్పల్ మేజర్‌న్యూస్ ః భువనగిరి ప్రీమియర్‌లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్ విజేతలైన మొదటి బహుమతి స్వామి లెవెల్ టీం జట్టుకు, రెండవ బహుమతి గెలుపొందిన నయనంపల్లి జట్టుకు, బిజేపీ పార్టీ భువనగిరి పార్లమెంటరీ కన్వీనర్ బందారపు లింగస్వామి, చౌటుప్పల్ పురపాలక పరిధి హైవే 9 హోటల్లో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూర నర్సయ్య గౌడ్ తన తల్లిదండ్రుల పేరు మీద బిఎల్‌ఆర్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి, సామాజిక కార్యక్రమాలు, క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకుని మల్లేశం, పోలోజు శ్రీధర్ బాబు, బత్తుల జంగయ్య గౌడ్, గొడుగు వెంకటేశం, మైల నరసింహ, ఆలే చిరంజీవి, దుర్గయ్య, టోర్నమెంట్ నిర్వాహకులు ఉష్కాగుల నాగరాజు, తడిసిన మల్లారెడ్డి, బూర నవీన్, ఓరుగంటి భాను ప్రకాష్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరికాయలు కొట్టి బస్సు ప్రారంభిస్తున్న నాయకులు

## వస్తా కొండురూ బస్సు పునః ప్రారంభం

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతున్న మండల ప్రజలు

## ఐలయ్యకు మంత్రి పదవి కేటాయించాలని కోరుతున్న ప్రజలు

గుండాల, మేజర్ న్యూస్ః ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను వస్తాకొండూర్ గ్రామ ప్రజలు అడిగిన వెంటనే ఆర్టీసీ బస్సు నైట్ హాల్ట్ సౌకర్యాన్ని పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా పిఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, మాజీ ఎంపీపీ రావుల హరిత దేవి ఆధ్వర్యంలో గ్రామంలో పండగను తలపించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, యాదాద్రి డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. చైర్మల్ లింగాల భిక్షం గౌడ్ మాట్లాడుతూ ఉదయం 5ః30 గంటలకు వస్తా కొండూరు మొదలై పెద్దపడిశాల, తుర్కలషాపూర్, గుండాల మీదుగా వయా ఆలేరు నుంచి బస్సు హైదరాబాద్ వెళ్తుందని ప్రయాణికులు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాలబిందెల లక్ష్మయ్య, నాయకులు తీగల కొమరయ్య, పసునూరి నర్సిరెడ్డి, ననుబోతు స్వామి, లవకుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# బీసీలు రాజకీయంగా చైతన్యం కావాలి

## ఎంపీ ఆర్.కృష్ణయ్య



రామన్నపేట, మేజర్‌న్యూస్ : బీసీలు రాజకీయంగా చైతన్యం రావాలని, ఎంపీ ఆర్ కృష్ణయ్య అన్నారు. అదివారం మండలంలోని ఇంద్రపాల్ నగరంలోని వ్యాపారవేత్త జిట్టబోయిన మల్లేశం ఫామ్హౌస్ సందర్శించిన అనంతరం, ఆయన మాట్లాడుతూ బీసీలు రాజకీయ ఆర్థిక విద్య రంగాలలో అభివృద్ధి కావాలన్నారు. ఓట్లు మనవి సీట్లు మనవి అనే నినాదంతో ముందుకు పోవాలని, అన్ని పార్టీలు బీసీలకు10 ఎంపీ సీట్లు కేటాయించాలని, బీసీలను విస్మరించిన పార్టీలకు తగిన బుద్ధి చెప్తారని ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ సమావేశంలో బిసి యువజన సంఘం రాష్ట్ర రాష్ట్ర కన్వీనర్ రాజ్ కుమార్, విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ, కసరబోయిన మచ్చ గిరి, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్, నరేష్ గౌడ్, మహాలింగం యాదవ్,నరసింహ రజక, సంజీవ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పెరక సంఘం కమిటీ సభ్యులు

## తెలంగాణ ప్రభుత్వానికి సహకరిస్తాం

## నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు గోవర్ధన్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పెరికకుల కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు, రాష్ట్ర వికలాంగుల విభాగం కార్పొరేషన్ చైర్మన్ గా పెరికకుల ముద్దుబిడ్డ ముత్తినేని. వీరయ్యని నియమించినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వారి యొక్క సహచర మంత్రి వర్గానికి జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఉత్తమ్‌కుమార్ రెడ్డికి, జానారెడ్డికి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కి కృతజ్ఞతాభివందనాలు. రాష్ట్రంలో ఎన్నో కులాలు ఉన్నప్పటికీ మా పెరికకుల కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు గాను రేపు రాబోయే ఎంపీ ఎలక్షన్‌లో రాష్ట్రంలో ఉన్న మా కుల సభ్యులందరినీ ఏకధాటిపై తీసుకొచ్చి ప్రతి ఎంపీ నియోజకవర్గంలో గంపగుత్తగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయించి మీ రుణం తీర్చుకుంటామని పెరుక కుల జిల్లా గౌరవ అధ్యక్షులు అంగిరేకుల గోవర్ధన్ అన్నారు. చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా పెరిక సంఘం ఉపాధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు అంగిరేకుల పాండు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆరుగురు పేకాటరాయుళ్ళ అరెస్ట్

## రూ.5 వేలు స్వాధీనం

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ఆరుగురు పేకాట రాయుళ్లను వారిని అరెస్టు చేసిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన కథనం ప్రకారం మండల పరిధిలోని మాచారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం అందడంతో పోలీసులు వెళ్లగా, విషయం గమనించిన పేకాట రాయుళ్లు పరుగులు తీయడంతో పోలీసులు చాకచక్యంగా వెంటాడి పట్టుకున్నట్లు, వీరి నుంచి రూ.5 వేల నగదును స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. వీరు హుజూర్‌నగర్, ఖమ్మం, జగ్గయ్యపేటకు చెందిన వారు.

# చెక్ పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## ఆర్డీఓ సూర్యనారాయణ



కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం నల్లబండగూడెం రామాపురం చెక్ పోస్టు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో వానాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలని కోరారు. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. తహశీల్దార్ రవి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# కోలాటం ఆడుతున్న మహిళలకు అభినందనలు

## బీజేపీ ఎం.పి అభ్యర్థి యస్.సైదిరెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణం 39వ గాంధీనగర్‌లో మహిళలకు నెల రోజులపాటు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తోగోటి రమేష్ చారి తెలియజేశారు. దానిలో భాగంగా శనివారం సాయంత్రం శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఒక పండుగ వాతావరణంలో విద్యుత్ దీపాలతో మామిడి తోరణాలతో వేదికను అలంకరణ చేసుకొని ఒకే రకమైన డ్రెస్ కోడ్ తోటి ఆధ్యాత్మిక పాటలతోటి కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందని, ఈ శిక్షణలలో 50 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వచ్చినటువంటి ఆధ్యాత్మిక ప్రవచకులు ఆర్కే వేదాంతం మాట్లాడుతూ ఒకప్పుడు గోకులంలో కృష్ణునితో గోపికలు కోలాటం నృత్యం చేసే వారిని, అటువంటి కోలాట నృత్యం మీరు నేర్చుకోవడం ఎంతో అదృష్టమని, కోలాటం ద్వారా మహిళలకు శారీరకంగా ఆరోగ్యంగా మరియు ఆధ్యాత్మిక పాట తోటి మానసికంగా ప్రశాంతంగా ఉంటుందని యొక్క ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినటువంటి మాస్టర్ రమేష్‌కి శిక్షణ పొందినటువంటి మహిళలకు అభినందనలు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా నల్లగొండ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శాసనంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కోలాటం మా హుజూర్ నగర్‌లోనే ఆడుతుంటారు. అనుకునే వాడినని, ఇక్కడికి వచ్చిన తర్వాత మహిళల కోలాటం ప్రదర్శన చూసిన తర్వాత నల్గొండలో కూడా ఇంతటి అద్భుతమైనటువంటి కోలాటాన్ని మహిళలు నేర్చుకుంటున్నారని వాళ్ళందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, పార్లమెంట్ ఇంచార్జ్ బండారు ప్రసాద్, కౌన్సిలర్ దాసరి సాయి, కౌన్సిలర్ బొజ్జ నాగరాజు, కార్యక్రమాని వీక్షించడానికి కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## ఎంఈఓ సలీం షరీఫ్

నడిగూడెం, మునగాల మేజర్‌న్యూస్ : పదవ తరగతి పరీక్ష లకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నడిగూడెం, మునగాల మండలాల ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు. నడిగూడెంలో రెండు పరీక్ష కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలం లో 11 ప్రభుత్వ పాఠశాల లు,ఒక ప్రవేటు పాఠశాల ఉందని 310 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు,6గురు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పరీక్ష కు హాజరు కాన్నుట్లు తెలిపారు. మునగాలలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మునగాల మండలంలో 11 ప్రభుత్వ, 4 ప్రైవేటు పాఠశాల లు ఉన్నాయని 297 మంది ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులు, 54 మంది ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పరీక్ష కు హాజరు అవుతున్నట్లు తెలిపారు.పరీక్ష కేంద్రాల్లో మంచి నీరు,విద్యుత్, మూత్ర శాల లు,మరుగు దొడ్లు వంటి అన్ని సౌకర్యాలు సిద్ధం చేసినట్లు తెలిపారు.పరీక్ష కేంద్రాల వివరాలు ఇతర సమాచారం కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.విద్యార్థులు తల్లి దండ్రులు తమ సందేహాలను 9948267892 నంబర్ లకు సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.

# యాదాద్రి కొండ పై యాదాద్రీశుడి కళ్యాణానికి సర్వం సిద్ధం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి కొండ పై యాదాద్రీశుడి కళ్యాణానికి సర్వం సిద్ధం అయింది. శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సాయంత్రం స్వామివారి కల్యాణానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఆలయ తిరు మాడ వీధిలో వైభవోత్సవ కల్యాణం నిర్వహించనున్నారు. ఇందుకోసం ఆలయం చెంత, కొండ పై ఏర్పాట్లు పూర్తి చేశారు అధికారులు. తెలంగాణలో మరో తిరుమలగా విరాజిల్లుతున్న యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన స్వామిఅమ్మవార్ల కల్యాణ మహోత్సవాన్ని సాయంత్రం 8.45 గంటలకు నిర్వహించనున్న అర్చకులు. సాయంత్రం స్వామివారి కల్యాణం సందర్భంగా భద్రతను పెంచారు. కానిస్టేబుళ్లతో మొత్తం మంది సెక్యూరిటీ బలగాలతో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు పోలీసులు. భక్తుల సౌకర్యార్థం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. రాత్రి కొండ పై జరపనున్న కల్యాణానికి అన్నిఏర్పాట్లు సిద్ధం చేశారు అధికారులు. దాదాపు 10 వేల మంది భక్తులు కల్యాణాన్ని తిలకించేలా స్థలాన్ని సిద్ధం చేశారు అధికారులు. వీఐపీలు, వీవీఐపీల కోసం ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు. మీడియా కవరేజీ కోసం ప్రత్యేక గ్యాలరీ సిద్ధం చేశారు. ఇప్పటికే కళ్యాణ తంతు జరిపే మండపం, ప్రధాన ఆలయంను, వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు కళ్యాణమును వీక్షించేందుకు ఆలయ పరిసరాల్లో ఎల్ఈడి స్క్రీన్‌లు అమర్చారు.

# అధికారుల మధ్య సమన్వయ లోపం

## జెర్రిపోతుల గూడెం గ్రామంలో నీటి సమస్య

చిలుకూర్ మేజర్ న్యూస్: మండలంలోని జెర్రిపోతుల గూడెం గ్రామంలోని నీటి సరఫరా విభాగం గ్రామ పంచాయతీ అధికారులు, ఆర్‌డబ్ల్యూస్‌లోని మిషన్ భగీరథ అధికారులకు మధ్య సమన్వయ లోపంతో గ్రామంలో తీవ్రంగా నీటి సమస్య ఏర్పడిందని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అంబటి మోహన్ రావు, ప్రజలు ఆదివారం తెలిపారు. గత నెలరోజులుగా రెండవ వార్డు, ఆరవ వార్డు, ఏడవ వార్డు, పదకొండవ వార్డులలో త్రాగీనీరు , మానవ కార్యకలాపాలకు గ్రామపంచాయతీ ట్యాంకర్ అందించే నీరు సరిపడద నీరందక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్తులు తెలిపారు. ఇదిలా ఉండగా జెర్రిపోతులగూడంనకు రెండు సంవత్సరాలుగా మిషన్ భగీరథ నీరు ఈ గ్రామానికి అందకపోవడం గమనార్హం. ఈ విషయంపై అంబటి మోహన్‌రావు, పంచాయితీ కార్యదర్శి, ఆ ఊరి గ్రామస్తులు గతంలో భగీరథ వాటర్ ఆపరేటర్ శ్రీకాంత్‌కు పలుమార్లు విన్నవించారు. అయిన సమస్య తీరలేదు. కొందరు గ్రామస్తులు ఈ విషయాన్ని ఏఈ సిద్దార్ధ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన మాట్లాడుతూ ఈ విషయం నా దృష్టికి రాలేదని ఇకపై నిరందిస్తామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని ఆ గ్రామస్తులు కోరుకుంటున్నారు.



## 5 లక్షల మెజార్టీతో నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి

# కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోదిల శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు రమావత్ బాలు నాయక్



అడవిదేవుపల్లి మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోదిల శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు రమావత్ బాలు నాయక్ మాట్లాడుతూ కుందూరు రఘువీర్ రెడ్డికి ఏఐసిసి ఎంపీ టికెట్ ప్రకటించడంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరూ ఏకం కావాలి అని పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల్లో 5 లక్షల మెజార్టీతో మన సత్తా చాటాలని కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కందుల బాలయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

## కచలాపురం ఉపసర్పంచ్ కంచరకుంట్ల రవీందర్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : కందుల బాలయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు ఆని కచలాపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ కంచరకుంట్ల రవీందర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని కచలాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల బాలయ్య ఆదివారం మృతిచెందారు. గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కందుల బాలయ్య పార్థివ దేహంపై పూల మాల వేసి నివాళలర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ. 10.000/- ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొండకింది రాంరెడ్డి నరేష్ ,జెట్టి గణేష్ ముదిరాజ్, పండుగ అశోక్, బోయపల్లి నర్సింహా,నాగం యాదగిరి రెడ్డి. పండగ రాజు ముదిరాజ్, పండుగ సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న సుర్వి నర్సింహ్మా గౌడ్



చౌటుప్పల్ మేజర్ న్యూస్: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న తాళ్లసింగారం గ్రామంలో ఇటీవల మరణించిన సరిపల్లి నరసమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ సుర్వి నరసింహగౌడ్, 100 కేజీల బియ్యం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దొనకొండ కృష్ణ, సురిపల్లి మారయ్య, మట్టంపల్లి శ్రీశైలం, సుక్క నరసింహ, సరిపల్లి సాయిలు, సరిపల్లి మల్లేష్, అశోక్, వెంకటేష్, లింగస్వామి, సూరి తదితరులు పాల్గొన్నారు.

# యాగశాల వద్ద కొనసాగుతున్న పూజలు

## ఉత్సవమూర్తులకు జలాభిషేకాలు

## ఈ నెల 20న భారీ అన్నదానం











కోదాడ, మేజర్ న్యూస్ : కోదండరామాలయం పునఃప్రతిష్ట మహోత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. నాగుబండి రామ్మూర్తి నగర్‌లోని యాగశాలలో ఆదివారం ఉత్సవమూర్తులకు జలాభిషేకాలు నిర్వహించారు. పలువురు పట్టణ వాసులు బిందెలతో నీటిని తెచ్చి ప్రతిష్టామూర్తులకు అభిషేకించారు. వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు చేశారు.

**ఈ నెల 20న మెగా అన్నదానం**

పునఃప్రతిష్టా మహోత్సవంలో భాగంగా 20న పట్టణంలో మెగా అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. టీటీడీ కళ్యాణ మండపం, పెరిక హాస్టల్, కాశీనాథం ఫంక్షన్, నాగుబండి రామ్మూర్తి నగర్‌లో యాగశాల వద్ద, గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ ఆవరణలో అన్న వితరణ ఉంటుందన్నారు. పట్టణంతో పాటు పరిసర ప్రాంత ప్రజలు ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# దేవుడికి గుర్తుగా దేవాలయాల నిర్మాణం

## సాకార, నిరాకర రూపాలను గుర్తుచేసే రెండు రకాల ఆలయాలు

## నేడు వివిధ రకాల దేవతలకు గుడులు

## కోర్కెలు నెరవేర్చే కేంద్రాలుగా మారిన దుస్థితి

## రాయినిగూడెం గ్రామంలో జకాత్ (దేవుడి సేవ)



కోదాడ (గరిడేపల్లి), మేజర్‌న్యూస్ : పూర్వం బ్రహ్మజ్ఞానాన్ని తెలుసుకున్నవారు భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని తెలియజేయాలనే సదుద్దేశ్యంతో దేవుడికి గుర్తుగా దేవాలయ వ్యవస్థను ఎంతో ఉన్నతంగా చేపట్టారని ఇందూ జ్ఞాన వేదిక కోదాడ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో ఆదివారం జకాత్ (దేవుడి సేవ) నిర్వహించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంతం ఆధారంగా ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన భగవద్గీత, బైబిల్, ఖుర్‌ఆన్ తదితర 100 గ్రంథాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.

**పూర్వం దేశంలో రెండు రకాల ఆలయాలే ... నేడు కోట్లాది ఆలయాలు**

దేవుడు సూదిమొన పట్టే సందు లేకుండా అణువణువునా వ్యాపించి సృష్టికి మూలధారంగా ఉన్నట్లు భారతదేశంలోని జ్ఞానులు వేల సంవత్సరాల క్రితమే తెలుసుకున్నారన్నారు. అంతేగాకుండా దేహంలోనే దేవుడు ఆత్మగా ఉన్నాడని, ఆత్మ జ్ఞానం గురించి వేల సంవత్సరాల క్రితమే భారతదేశంలోని జ్ఞానులు తెలుసుకోగలిగారన్నారు. అప్పటి జ్ఞానులు భవిష్యత్ తరాలకు దేవుడి గురించి తెలపాలని, మనిషి మెదడులో ప్రశ్న వచ్చి, దాని గురించి ఎప్పటికైనా ఆలోచించినప్పుడు మనిషి ఆత్మ జ్ఞానం వైపు ప్రయాణం సాగించేలా ఎంతో జ్ఞానపూరితంగా దేవాలయ వ్యవస్థను తీర్చిదిద్దారన్నారు. పూర్వపు జ్ఞానులు భావపూరితంగా ముక్కు, ముఖం, ఎటువైపు నుంచి చూసినా ఆకారం లేని రాయిని ఆరుబయట ప్రతిష్టించి, ఈశ్వర లింగంగా పిలుస్తూ పుష్పం ఉంచి భక్తిభావంతో నమస్కరించేవారన్నారు. పాణిమట్టమును ప్రకృతికి గుర్తుగా ఏర్పాటుచేశారన్నారు. దేవుడు అణువణువునా వ్యాపించినవాడు కనుక ఆరుబయటనే ఈశ్వర లింగాన్ని ప్రతిష్టించేవారన్నారు. అధర్మాలు ప్రబలి ధర్మం అంటే తెలియని సమయంలో దేవుడు తనకు తానుగా మానవ జన్మ తీసుకొని, ధర్మ సంస్థాపన చేస్తాడనే విషయాన్ని తెలిపేలా శంఖు, చక్ర, నామాలున్న ప్రతిమను రంగడి ఆలయంగా భావపూరితంగా ఏర్పాటుచేశారన్నారు. దేవాలయాల్లో ప్రతి పని భావపూరితంగా తీర్చిదిద్దారన్నారు. దేవాలయంలోని ఏడు గోపురాలు దేహంలోని ఏడు నాడీ కేంద్రాలకు గుర్తుగా ఏర్పాటుచేశారన్నారు. పూర్వం ఈ రెండు రకాల దేవాలయాలు చాలా అరుదుగా దేశంలో అక్కడక్కడ మాత్రమే ఉండేవన్నారు. ఆయా విషయాలు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన దేవాలయ రహస్యాలు తదితర గ్రంథాల్లో పూర్తిగా వివరించబడిందన్నారు. కాలక్రమంలో ధర్మాల స్థానంలో అధర్మాలు చోటుచేసుకొని పురాణాలను సృష్టించారన్నారు. శైవులు, వైష్ణవులు అనే తెగలుగా ఏర్పడి పలు మార్పులు జరిగాయన్నారు. ఈశ్వర లింగం వేరు, శంకరుడు వేరు అని కనీస జ్ఞానం తెలుసుకోకుండా నంది వాహనం, పార్వతి, విఘ్నేశ్వరుడు, సుబ్రహ్మణ్యస్వామి తదితర పురాణ కథలను చేర్చి పద్దతులను మార్చివేశారన్నారు. వివిధ రకాల దేవతలకు భావరహితంగా గుడులు కట్టి ఆరాధించడం చేస్తున్నారన్నారు. చదువుకు ఒక దేవత, డబ్బుకు ఒక దేవత, ఆరోగ్యానికి ఒక దేవత, గ్రామ దేవతలు, క్షుద్ర దేవతలు ఇలా కోట్లాది దేవతలను సృష్టించుకొని అధర్మ ఆరాధనలు చేస్తున్నట్లు వివరించారు.

**ఎన్ని ప్రదిక్షణలు చేయాలో తెలియని వైనం**

ధర్మాలన్నీ అధర్మాలుగా మారిన తరుణంలో దేవాలయంలో ఎన్ని ప్రదిక్షణలు చేయాలో కూడా మనందరికి తెలియకుండా పోయింది. ఎన్ని ప్రదిక్షణలు చేయాలో, ఎందుకు చేయాలో కూడా ఆచార్య ప్రబోధనంద యోగీశ్వరులు వివరించినట్లు గుర్తుచేశారు. పంచభూతాలతో నిర్మితమైన దేహం లేకుండా పోయి దేవుడిలో ఐక్యం కావాలనే ఉద్ధేశ్యాన్ని తెలుపుతూ అయిదు ప్రదక్షిణలు మాత్రమే చేయాలని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు తన గ్రంథాల ద్వారా స్పష్టంగా పేర్కొన్నారన్నారు.

**మానవుల కోర్కెలు నెరవేర్చే వ్యాపార కేంద్రాలుగా ఆలయాలు**

మానవుల కోరికలు తీర్చే వ్యాపార కేంద్రాలుగా ఆలయాలు మారిపోవడం విచారకరం అన్నారు. పలానా పని నెరవేర్చితే నీకు పలానా వస్తువు ఇస్తానని





మొక్కుకోవడం అత్యంత విచారకరం అన్నారు. దేవతకి, మనిషికి మధ్య ఆశ అనే గుణంతో భక్తి ముసుగులో వ్యాపారం జరుగుతుందన్నారు. భగవద్గీతను బోధించిన గీతాచార్యుడు అంతా కర్మానుసారమే జరుగుతుందని వివరించాడన్నారు. ఏ పని అయినా దేవుడికి తెలియకుండా జరగదని చెప్పినప్పుడు మరి ఇదంతా ఆయనకు తెలియకుండా జరుగుతుందా అంటే తనకు ఇష్టులు కానివారిని అపమార్గం పట్టించడానికే జరుగుతున్నట్లు అర్థం చేసుకోవాలి. మరి దేవుడికి ఇష్టుడిగా మారాలంటే భగవంతుడు చెప్పిన గీతాజ్ఞానాన్ని తెలుసుకొని ఆచరించడం వలన ఆత్మజ్ఞానంపై అవగాహన ఏర్పడి దేవుడి మార్గంలో నడిచినట్లవుతుందని వివరించారు.

**ప్రమాదాలకు గురవుతున్న దేవతాభక్తులు**

దేశంలో వివిధ రకాల ప్రముఖ ఆలయాలకు వెళ్లేవారు పలు సందర్భాల్లో ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. ఆయా విషయాలను ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు గతంలోనే పలు సందర్భాల్లో వివరించారని గుర్తుచేశారు. దేవుడిని విస్మరించి దేవతలను ఆరాధించేవారిపై ఆగ్రహంగా ఉన్న దేవుడి పాలకులు అవకాశం చూసి ప్రమాదాలకు గురిచేసి శిక్షిస్తున్నట్లు స్వామి ద్వారా మనందరికి తెలిసింది.

**దేహం బయట చూస్తే అంతా ప్రకృతే**

దేహం లోపల దేవుడు ఆత్మగా ఉండి దేహరథాన్ని కర్మానుసారం నడుపుతూ కష్ట సుఖాలను జీవుడికి అందిస్తున్నాడన్నారు. కర్మ సిద్ధాంతం ఆధారంగా సృష్టిలో పాలన నడుస్తుందన్నారు. దేహం లోపల ఉన్న ఆత్మ (దేవుడి)ని అధ్యయనం చేయడమే ఆధ్యాత్మికమని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వివరించాడన్నారు. ఆత్మజ్ఞానాన్ని త్రైత సిద్ధాంతం ఆధారంగా 100 గ్రంథాల్లో బోధించాడన్నారు. ఆత్మ జ్ఞానం, యోగ శాస్త్రం, ధర్మ శాస్త్రం, బ్రహ్మ జ్ఞానం ఇలా ఏ పేరుతో పిలిచినా దేవుడి గురించేనన్నారు. సృష్టికర్తను హిందువులు పరమాత్మ అంటే, క్రైస్తవులు యెహోవా అంటారని, ఇస్లాం మతస్తులు అల్లాహ్ అంటారన్నారు. మన దేహంలోనే సృష్టి అంతా సూక్ష్మంగా ఏర్పాటుచేశాడన్నారు. దేహంలోనే సూర్య నాడి సూర్యుడికి గుర్తుగా, చంద్ర నాడి చంద్రుడికి గుర్తుగా ఉన్నాయన్నారు. పంచ భూతాలు అనగా ఆకాశం, గాలి, అగ్ని, నీరు, భూమి కలయికతో శరీర నిర్మాణం జరిగిందన్నారు. ఇంటింటి ప్రచారంలో ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక కోదాడ కమిటీ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు, వంగాల మహేష్, ఉల్లి అరుణ, ముత్తవరపు శైలజ, జాస్తి శివరామకృష్ణ, చల్లా నర్సింహారావు పాల్గొన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా.

సూర్య



# శుభకార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి





కోదాడ, మేజర్‌న్యూస్ : కొమరబండలో కోసూరి నరేష్ ఇంట్లో జరిగిన శుభకార్యం లో ఎమ్మెల్యే పద్మావతి పాల్గొన్నారు. తూమాటి నాగిరెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, షరీఫ్, సంపెట రవి, డేగ కొండయ్య, పవన్, రాజేష్, వంశీ, ఇవిఆర్ పాల్గొన్నారు.

# నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు

## 5 నిమిషాలు ఆలస్యమైన అనుమతి

## వచ్చే నెల 2వరకు కొనసాగింపు

## ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు

## జిల్లాలో మొత్తం 109 పరీక్షకేంద్రాలు,

## పరీక్షలకు హాజరుకానున్న19,715 మంది విద్యార్థులు

## డిఈవో భిక్షపతి

నల్గొండ జిల్లా బ్యూరో: 10 తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభకానున్నాయి. వచ్చే నెల 2వ తేది వరకు కొనసాగుతాయని ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు ఉంటుందని విద్యార్థులు పరీక్ష సమయానికన్నా అరగంట ముందుగానే చేరుకోవాలని డీఈవో భిక్షపతి తెలిపారు. 5 నిమిషాలు ఆలస్యమైన అధికారులు పరీక్ష హాలులోకి అనుమతిస్తారని, ప్రభుత్వ నిర్ణయంతో ఈ సారి నుంచి దీనిని అమలు పరుస్తున్నామని, అందుకు తగినట్టుగా విద్యాశాఖ చర్యలు చేపట్టనుందన్నారు. నల్గొండ జిల్లాలో 19715 మంది విద్యార్థులు పరీక్షలు హాజరవుతున్నారు. ఇందుకుగాను 109 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 6 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్ష పత్రాల పరిరక్షణకు పోలీస్ స్టేషన్లలో కస్టోడియల్ సెంటర్స్‌ను ఏర్పాటు చేశామని, ఇప్పటికే రెండు సెట్ల ప్రశ్నాపత్రాలు వచ్చాయని, వాటిని సమీప పోలీస్ స్టేషన్లలో భద్రపరిచేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో 10వ తరగతి పరీక్షలు పక్కాగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాల వద్ద 144 అమలులో ఉంటుదన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకండా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశామన్నారు. పరీక్ష కేంద్రాలు మంచీనీరు. నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతామన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకొని ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతతో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్నా కంట్రోల్ రూం టోల్‌ఫ్రీ నెం. 9121212513 కి సంప్రదించవచ్చని డిఈవో కోరారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ : రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదివిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిస్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో

భాగస్వామ్యం

# ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసిన గండు బస్వయ్య యాదవ్



బీబీనగర్,మేజర్,న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మండలంలోని వెంకిర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండు బస్వయ్య యాదవ్ ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి లడ్డు ప్రసాదం అందజేశారు.

# నేటినుంచి పదవ తరగతి పరీక్షలు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ఏప్రిల్ రెండవ తేదీ వరకు వరకు నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు మండల వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులకు మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి ఎన్.రవి ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో 230 మంది విద్యార్థులు, ప్రాథమిక పాఠశాలలో 95 మంది మొత్తం 325 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, రెండు పరీక్ష కేంద్రాలలో 17 మంది ఇన్విజిలేటర్లు, ఇద్దరూ చీఫ్ సూపర్డెంట్లు, ఇద్దరు డిపార్ట్మెంట్ల అధికారులు, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్లు, పరీక్షల విధుల కోసం కేటాయించబడినట్లు ఆయన తెలిపారు. ఈ రెండు పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు, సరిపోను బెంచీలు, మంచినీటి సౌకర్యం, విద్యుత్తు, టాయిలెట్ సౌకర్యం కల్పించినట్లు, గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో పరిశుభ్రంగా చేయించడం జరిగిందని, నేటి నుండి రెండు పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. అలాగే జిరాక్స్ సెంటర్ లను మూసివేయమని కోరినట్లు తెలిపారు. రెండు పరీక్ష కేంద్రాలను మండల తహసీల్దార్ మహేందర్ రెడ్డి, అధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న 11 ఉన్నత పాఠశాలల నుండి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు.

# ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లింగాల గ్రామంలోని ప్రతి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సాయం చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్స్ లో గ్రామానికి చెందిన మామిడి భిక్షం తిరపమ్మ కుమార్తె గౌతమి వివాహానికి ఆదివారం హాజరైన దొంగరి గోపీకృష్ణ నూతన దంపతులను ఆశీర్వదించి రూ. పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన ప్రతి ఆడబిడ్డ వివాహానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నానని, గ్రామంలోని ప్రతి ఒక్కరి కష్టనష్టాల్లో ఖచ్చితంగా తోడుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంగరి జనార్ధన్, గౌతమి, జయమ్మ, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో టిడిపిదే అధికారం

## కెసిఆర్ కంటే జగన్ ది ఘోరమైన ఓటమి

## టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్

## – తెలంగాణ ప్రభుత్వ వంద రోజుల పాలన పట్ల ప్రజల్లో సానుకూలత



మునుగోడు, మేజర్‌న్యూస్ : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మునుగోడులో తెలుగు నాడు రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షులు పర్లపెల్లి రవీందర్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో 10 సంవత్సరాలు కేసీఆర్ చేసిన పాలనకంటే అధ్వానంగా ఏపీలో సీఎం జగన్ పాలన ఉందని విమర్శించారు. కెసిఆర్‌కు పట్టిన గతే ఏపీలో సీఎం జగన్ కు పడుతుందన్నారు. జగన్ చేస్తున్న అవినీతి అక్రమాలు దౌర్జన్యాలు పై ప్రజలు తీవ్ర వ్యతిరేకత ఉన్నారని తెలిపారు. కెసిఆర్ కంటే ఘోరమైన ఓటమి జగన్ చూడనున్నారని పేర్కొన్నారు.నిత్యం ప్రజల కోసం శ్రమించే టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయి 20 సంవత్సరాలు అవుతున్న ఇంకా పటిష్టమైన క్యాడర్ ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి మూడు నెలలు కాకముందుకే మునిగిపోతుందని విమర్శించారు. అవినీతి అక్రవాలు మోసపు పునాదులతో పెరిగిన పార్టీలు ఎక్కువ కాలం మనుగడ సాగవని పేర్కొన్నారు. తెలంగాణలో 100 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ప్రజలకు సమర్థవంతమైన పారదర్శకమైన నీతి నిజాయితీతో కూడిన ప్రజాపాలనను అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు కష్టపడుతున్నారనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. ఉచిత బస్సు సౌకర్యం, గృహాలకు 200 యూనిట్లు కరెంటు ఉచితం, 500కే గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలు కొద్ది రోజుల్లోనే అమలు చేయడంతో పాటు తోపాటు, 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం వంటి అంశాలు ప్రజల్లో ప్రభుత్వం పై నమ్మకం కలిగిందన్నారు. ఈ సమావేశంలో తెలుగు నాడు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, టీడీపి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు, మునుగోడు అధ్యక్షులు పొడపంగి సైదులు, గట్టుప్పల అధ్యక్షులు నెట్టు శ్రీకాంత్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోసుకొండ వెంకటేష్, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి కోలను వేణుగోపాల్ రెడ్డి, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు చౌట గణేష్, కందగడ్డ మురళి, కర్నాటి వినయ్, నాయకులు లక్ష్మీనారాయణ, యాదయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



మోత్కూర్, మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన నాగరిగారి ప్రితంను ఆదివారం హైదరాబాద్‌లో తన నివాసంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ అయాజ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్, బండారు ప్రశాంత్ రెడ్డి, ఎండి జావిద్, మున్సిపాలిటీ మైనార్టీ అధ్యక్షుడు బాబర్, గంధమల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలు వైద్య ఆరోగ్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి



శాలిగౌరారం మేజర్ న్యూస్ః స్వంచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న వైద్య ఆరోగ్య క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ యర్ర శంభులింగారెడ్డి కోరారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నల్గొండలోని ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో శాలిగౌరారంలోని జెడ్పి స్కూల్‌లో ఆదివారం ఉచిత మెగా వైద్య శిభిరంను జిల్లా చైర్‌పర్సన్ యర్ర శంభులింగారెడ్డి, హాస్పిటల్ ఎండి ఎం. ప్రదీప్ కుమారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద, మధ్యతరగతి ప్రజలు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు పట్టణాలలోని హాస్పిటళ్లకు ఆర్థిక భారంతో వెళ్లలేక ఇబ్బందుకు పడుతున్న తరుణంలో హాస్పిటల్ వారే ఇక్కడికి వచ్చి వైద్య సేవలు అందిచడం అభినందనీమన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు సేవలందించడంలో ముందుదన్నారు. ఈ వైద్య శిభిరంలో గుండె, మెదడు, నరాలు, వెన్నుముఖ, గ్యాస్ట్రో, యూరో, ఆర్థో, డాక్టర్లు పాల్గొని సబంధిత పరీక్షలు చేశారు. దాదాపు 600 మందికి పీరక్షలు చసి మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు శశాంక్‌కోడి, రవి శంకర్ కన్నా, సాయి మౌనిక చెరుకూరి, వై. శశీంద్ర బచ్చ, రాజేంద్రప్రసాద్, మహేష్, వేమవరపు, పవన్ కుమార్, మారోజు వెంకటాచారి, డెంకల సత్యనారాయణ, వడ్లకొండ భిక్షం, జగదీష్ బాబు, కరుణాకర్, వీరస్వామి, భీష్మచారి, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిభిరం



మిర్యాలగూడ మేజర్ న్యూస్ః కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో శీతాకాలపు ప్రత్యేక శిభిరంలో భాగంగా మూడవ రోజు యాద్గార్‌పల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వీధులలో కంపచెట్లను తొలగించి రోడ్లకు ఇరువైపులా పరిశుభ్రంగా చేశారు. అదేవిధంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న మురికి కాలువలను శుభ్రం చేశారు. పాఠశాలలో పిచ్చిమొక్కలను తొలగించారు. యాదగిరిపల్లి గ్రామంలో జరుగుతున్న శీతాకాలపు ప్రత్యేక శిభిరాన్ని సందర్శించిన మహాత్మాగాంధీ ఎన్ఎస్ఎస్ సెల్ విభాగం జూనియర్ అసిస్టెంట్ రామరాజు హరికిషన్ రావు మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రతనై చైతన్యం కల్పిస్తూ గ్రామ ప్రజలతో మమేకమై ఈ శిభిరంలో వాలంటీర్స్ పనిచే స్తున్నరని అన్నారు. వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ కోటయ్య, వాలంటీర్లు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు సన్మానం

మోత్కూర్, మేజర్ న్యూస్ః తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌తో చదువుకున్న స్థానిక జెడ్‌పిహెచ్ఎస్ సహ విద్యార్థులు ఆదివారం ఆయనను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి జి. సోమనర్సయ్య, టి.వేణుగోపాల్ రెడి, గణేష్, ఏనుగు జితేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

